ప్రజాశక్తి
మంగళవారం 19 నవంబర్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

# నదీ తీరంలో ఇసుకాసురులు

- హైకోర్టు నిషేధం ఉన్నా అక్రమ రవాణా
- చేతులెత్తేసిన పోలీసు, రెవెన్యూ అధికారులు
- చల్లపల్లిలో బరి తెగించిన మాఫియా

**ప్రజాశక్తి-చల్లపల్లి**

నదీ తీర ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలపై హైకోర్టు నిషేధం ఉన్నప్పటికీ అక్రమంగా తరలుతోంది. అడ్డూఅదుపు లేకుండా ఇసుకాసురులు రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవడంలేదు. చల్లపల్లి మండల పరిధిలోని నడకుదురు, నిమ్మగడ్డ, వెలివోలు నదీ తీర ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సాక్షిగా ట్రాక్టర్లు, టైర్ల బండ్లతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదు. చల్లపల్లి మండలం సిఆర్‌జెడ్ పరిధిలో ఉందని, నదీ పరివాహక ప్రాంతం నుండి ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్, ఎస్ఐ గత నెల 25న తహశీల్దార్ కార్యాలయంలో (మిగతా 2లో)

## దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి

- ఎస్ఐకు పాత్రికేయుల వినతి

ఎస్ఐకు వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

**ప్రజాశక్తి-చల్లపల్లి:** చల్లపల్లి మండల ప్రజాశక్తి విలేకరిపై దౌర్జన్యానికి పాల్పడిన ఇసుక మాఫియా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ పి.బాలకృష్ణకు సోమవారం పాత్రికేయులు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని వెలివోలులో ఇసుక డంపింగ్ చేస్తున్న దృశ్యాలను ఫొటో తీసిన విలేకరి బాబురావు ఇంటిపై ఆదివారం రాత్రి ఇసుక అక్రమార్కులు దౌర్జన్యం చేసి దుర్భషలాడి బెదిరించినట్లు తెలిపారు. ఇసుక తోలుకునే అధికారం తమకు ఇచ్చారని, ఇసుక అక్రమ రవాణా ఫొటోలు తీసిన విలేకరిపై దౌర్జన్యం చేసిన కుంపటి బసవయ్య, కుంపటి కృష్ణారావులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గడ్డిపాటి సుధీర్‌బాబు, లంక బాబు, బిడిఆర్, తులసీరామ్, పెనుమూడి శ్రీనివాసరావు, అహ్మద్, పేరం మధుసూదన్ రెడ్డి, ఆకురాతి హరిప్రసాద్, కుంపటి బాబురావు, కాంగ్రెస్ నాయకులు మీరు రిజ్వాన్, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా పట్టాభిరామ్

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా సంతకం చేస్తున్న పట్టాభి

**ప్రజాశక్తి-విజయవాడ:** నేటి యువత సామాజిక స్పృహ కలిగి ఉండటంతో పాటు ప్రశ్నించేతత్వాన్ని అలవరచుకోవాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించడంతో పాటు ఎదురొడ్డి పోరాడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. స్వయం కృషితో అందరి సహకారంతో ఈ స్థాయికి వచ్చానన్నారు. చెత్త నుంచి సంపద తయారీతో పాటు విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా కేంద్రం నుంచి నిధులు ఎక్కువ వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్‌గా పట్టాభి పని చేయడం ఆనందంగా ఉందన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టాభి గత ప్రభుత్వం అరాచకాలను ధైర్యంగా ఎదిరించారన్నారు. గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా భయ పడలేదన్నారు. ఆర్టీసీ మాజీ ఛైర్మన్ వర్ల రామయ్య, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ తన పోరాట పటిమ ద్వారా నేడు ఈ స్థాయికి పట్టాభి ఎదిగారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ జెడ్‌పి ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, నాయకులు మన్నం మోహన్ కృష్ణ, నాగుల్ మీరా, మాల్యాద్రి, బాలకోటయ్య, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాల సమస్యలు పరిష్కరించండి

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి
- విజయవాడ, బందరు ధర్నా చౌక్‌ల్లో ధర్నాలు

విజయవాడలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

బందరులో ధర్నా చేస్తున్న ఆశాలు

**ప్రజాశక్తి-విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా)**

పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వారిని కార్మికులుగా గుర్తించి ఇతర సౌకర్యాలను కల్పించాలని .పి. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద ధర్నాచౌక్, మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో సోమవారం ధర్నాలు నిర్వహించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమానికి టి.హవేలీకుమారి అధ్యక్షత వహించగా ధనలక్ష్మి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు చెల్లించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని కోరారు. ఆశాలకు రిటైర్మెంట్ జిఒ వర్తింపజేయాలని, గ్రూప్ ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా మార్పు చేయాలన్నారు. ఫిబ్రవరి 9న (మిగతా 2లో)

# రైతుకు విత్తనపోటు

రైతు సేవ కేంద్రంలో మినుము విత్తనాలు

- బయట మార్కెట్లో కన్నా ప్రభుత్వ దుకాణాల్లోనే ధర ఎక్కువ
- కొనుగోలుకు వెనుకంజ వేస్తున్న రైతులు

**ప్రజాశక్తి-పెడన**

రైతులకు విత్తనపోటు తప్పడంలేదు. కర్షకుడి సంక్షేమమే ధ్యేయమని చెబుతున్న ప్రభుత్వం వారి నడ్డి విరుస్తోంది. అసలే పెట్టుబడులు పెరిగి రైతాంగం ఆందోళన చెందుతుంటే పెరిగిన విత్తన ధరలు రైతులపై మరింత భారం మోపుతున్నాయి. బయట మార్కెట్లో కన్నా 15 శాతం అధికంగా ప్రభుత్వం ధరను ప్రకటించడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తొలిరోజునే ఒక్క రైతు కూడా రైతు సేవా కేంద్రాల ద్వారా కిలో విత్తనాలు కొనుగోలు చేయకపోవడం ఇందుకు నిదర్శనం.

పెడన నియోజకవర్గ పరిధిలోని గూడూరు, పెడన మండలాల్లోని రైతు సేవా కేంద్రాలకు ఆరుతడి విత్తనాలైన ఎల్‌బికె 752 (బండ పాలిష్) విత్తనాలు ఆదివారం రాత్రి దిగుమతి అయ్యాయి. గూడూరు మండలంలో 12 రైతు సేవా కేంద్రాలకు 70 క్వింటాళ్ల వరకు, పెడన మండలంలో 90 క్వింటాళ్ల వరకు ప్రభుత్వం దిగుమతి చేసింది. సోమవారం రైతు సేవ కేంద్రాల వద్ద ఒక రైతు కూడా ఈ విత్తనాలను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపులేదు. గత ప్రభుత్వం ఇవే విత్తనాలు 105 రూపాయలు ప్రకటించగా ప్రైవేటు వ్యాపారస్తులు, దళారులు 110 నుంచి 120కి అమ్మకాలు చేశారు. వీటిలో 80 శాతం సబ్సిడీ పోగా కేవలం 20 శాతం మాత్రమే రైతుల నుంచి నగదు తీసుకొని విక్రయాలు చేశారు. అందుకు భిన్నంగా ఈ ఏడాది ప్రైవేట్ వ్యాపారస్తులు కిలో 110 నుంచి 120కి అమ్మకాలు చేస్తుండగా ప్రభుత్వం మాత్రం అదే రకం కిలో 120 రూపాయలని ప్రకటించింది. దీంతో 22 శాతం సబ్సిడీ పోగా 98 రూపాయలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. విషయం తెలుసుకున్న రైతులు కేవలం కిలోకి 10 నుంచి 15 రూపాయలు మాత్రమే వ్యత్యాసం ఉండటంతో స్థానిక వ్యాపారులు, ప్రైవేటు వ్యక్తుల (మిగతా 2లో)

చేనేతను ప్రోత్సహించాలి : కలెక్టర్ 5

బందరు కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న 108 ఉద్యోగులు

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

బందరులో 108 ఉద్యోగుల ధర్నా వార్త 5లో

## మొదటిపేజీ తరువాయి

### నదీ తీరంలో ఇసుకాసురులు

అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి చేసిన ప్రకటనలు మాటలకే పరిమితమయ్యాయి. సిఆర్‌జెడ్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై రెవెన్యూ, పోలీసు శాఖ చర్యలు కాగితాలకే పరిమితమయ్యాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ఇసుక పథకం సక్రమంగా అమలు జరగాలని, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినప్పటికీ సిఆర్‌జెడ్ పరిధిలో అమలు కాకపోవడం పట్ల అధికారుల విధి నిర్వహణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక రవాణా అడ్డుకునేందుకు స్థానిక పోలీసులు రెవెన్యూ అధికారులకు సహకరించడంలేదనే ఆరోపణలు రెవెన్యూ ఉద్యోగుల నుండి వ్యక్తమవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణా నిర్వాహకులు వాహనదారుల వద్ద నుండి లోడింగ్, ర్యాంపింగ్, కాపలా, నిర్వహణ అంటూ ఒక్కొక్క ట్రాక్టర్ నుండి ఇరవై వందల రూపాయలు వసూలు చేస్తున్నారని, దీనిలో కొంత అధికారులకు కూడా ఇవ్వాలని నిర్వాహకులు చెప్పడం పట్ల అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రుళ్లు ఇసుకాసురులు అక్రమ వసూళ్లకు పాల్పడటం ఆనవాయితీగా మారింది. గ్రామాల్లోని కూటమి నాయకులు ఇసుక అక్రమార్కులకు అండగా నిలబడి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని కొంతమంది నాయకులు విమర్శిస్తున్నారు. ప్రతిరోజూ సాయంత్రం వందల ట్రాక్టర్లతో మొదలవుతున్న అక్రమ రవాణా తెల్లవారుజాము వరకు కొనసాగిస్తూ అత్యధిక వేగంతో, సినిమా పాటలతో హోరెత్తిస్తూ నడకుదురు, పురిటిగడ్డ మేకావారిపాలెం పరిసర ప్రాంత ప్రజానీకానికి కంటి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే చల్లపల్లి-నడకుదురు రోడ్డు ప్రయాణం అంటేనే భయపడాల్సి వస్తుందని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. నిమ్మగడ్డలో పోలీసులపై జరిగిన దౌర్జన్యానికి భయపడి పోలీసులు రావడం లేదా, ఇంకా ఏమైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. రెవెన్యూ, పోలీస్ అధికారులు చేతులెత్తేయడంతో ఇసుకాసురులకు వరంగా మారింది. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోబోయిన వారిపై దౌర్జన్యానికి దిగడంతో పాటు అక్రమ కేసుల్లో ఇరికిస్తామంటూ అక్రమార్కులు భయపెడుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి సహజ సంపదను కాపాడి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆశాల సమస్యలు పరిష్కరించండి

రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో జరిగిన చర్చల సందర్భంగా రాత పూర్వక హామీలిచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఫైల్ ఫైనాన్స్‌లో ఉందని చెబుతున్నారు తప్ప వాటిని పరిష్కరించడంలేదని, వెంటనే జిఒల రూపంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని, రాజకీయ జోక్యం ఉండరాదని కోరారు. ఆశాలకు సెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశాలలో రిటైర్మెంట్ అయినా, మరణించినా వారి కుటుంబంలో వారిని ఆశాలుగా తీసుకోవాలన్నారు. ఆశాలకు ట్రైనింగ్ ఇచ్చి ఎఎన్‌యం, జిఎన్‌యం నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు, వ్యవసాయ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, వెస్ట్ సిటీ కార్యదర్శి ఇ.వి.నారాయణ, జి.వెంకట్రావు, నందిగామ, చందర్లపాడు నాయకులు కె.గోపాల్, వి.యేసోబు, యూనియన్ నాయకులు పి.శ్రీలక్ష్మి, ఇ.దుర్గాలక్ష్మి, జి.నాగేశ్వరి, ఇ.కమల, ఎన్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ధనశ్రీ మాట్లాడుతూ గంట పర్మిషన్ కావాలన్నా, ఒకరోజు సెలవు కావాలన్నా అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. అధ్యక్షురాలు జి.కుమారి మాట్లాడుతూ కొత్త రికార్డ్స్ ఏప్రిల్ ఒకటి నుండి నిర్వహించాల్సి ఉండగా నేటి వరకు ససరఫరా చేయలేదన్నారు. ఇలా అయితే రికార్డ్స్ ఏ విధంగా రాస్తామని ప్రశ్నించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డికె బాలాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూర సుబ్రమణ్యం, సిహెచ్ జయరావు, టి.చంద్రపాల్, వై.నాగలక్ష్మి, వి.స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

### రైతుకు విత్తనపోటు

వద్ద కొనుగోలు చేస్తున్నారు. దీని వల్ల సోమవారం ఈ రెండు మండలాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో ఒక కిలో కూడా కొనుగోలు చేయలేదు. బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వం ప్రకటించిన ధర ఎక్కువగా ఉండటం పట్ల కూటమి ప్రభుత్వంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వరకు 110 నుంచి 120 వరకు అమ్మకాలు చేసిన దళారులు, ప్రైవేట్ వ్యాపారస్తులు ప్రభుత్వం ప్రకటించిన ధర అనంతరం ఒక్కో కిలోకు మరో 10 నుంచి 15 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. తామైతే ధాన్యం డబ్బులు వచ్చిన తర్వాత నగదు చెల్లించవచ్చని, ఎలాంటి ఆధార్ కార్డులు, వ్యవసాయ ధ్రువ పత్రాలు అవసరం లేదంటూ వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. అలాగే ఈ పంట పండిన అనంతరం తామే కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు దీనస్థితిలోకి జారుకున్నారు. పెడన నియోజవర్గానికి దాళ్వా ఇవ్వకపోవడం, అలాగే విత్తనాలను అధిక ధరలకు విక్రయించడం కూటమి ప్రభుత్వం రైతులపై సీత కన్నేసిందనడానికి నిదర్శనమని రైతు సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని వ్యవసాయ శాఖ అధికారులకు తమ పరిధిలో మినుము విత్తనాలు ఎన్ని క్వింటాళ్లు కావాలి అన్న దానిపై నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు.

### ప్రజల నుంచి వినతులు స్వీకరణ

**ప్రజాశక్తి-విజయవాడ:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి పరిష్కరించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులతో కలిసి 97 అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులను ఏరోజుకారోజే ఓపెన్ చేయాలని, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాస్థాయిలోనే కాకుండా మండల, మునిసిపల్, డివిజనల్ స్థాయిలోనూ అర్జీల స్వీకరణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసినందున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

**సత్వర పరిష్కారాలను అందించండి : కమిషనర్**

ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందే ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారాలు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా సోమవారం 16 అర్జీలను స్వీకరించారు. నగర పరిధిలో గల వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆ సమస్య సంబంధించిన శాఖధిపతులకు పరిష్కారం అందించాలని కమిషనర్ ఆదేశించారు.

### 26న ధర్నాను విజయవంతం చేయాలి : ఎపిఆర్‌పిఎ

**ప్రజాశక్తి-విజయవాడ:** పెన్షనర్ల విద్రోహ దినం, ధర్నా కార్యక్రమం స్థానిక పిఎఫ్ ఆఫీసు వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) ఎన్‌టిఆర్‌జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, పెన్షనర్లను దగా చేస్తున్న మోడీ ప్రభుత్వం, డౌన్ డౌన్ మోడీ ప్రభుత్వం అంటూ పెన్షనర్లు పెద్దపెట్టుననినాదాలు చేశారు. ధర్నానుద్దేశించి ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎ శాస్త్రి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న విధానాల వలన పెన్షనర్లు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరల సూచికతో లింక్ అయినా కరువు బత్యంతో కలిపి ఇవ్వాలని కోరారు. పెన్షనర్లందరికీ కట్ ఆఫ్ తేదీ తొలగించి, హయ్యర్ ఆప్షన్లు, పెన్షన్లు మంజూరు, రైల్వేలలో వృద్ధులకు, పెన్షనర్లకు 50 శాతం ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. హయ్యర్ పెన్షన్ అమలులో సుప్రీంకోర్టుతీర్పును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేయకుండా పెన్షనర్ల నుంచి లక్షలాది రూపాయలు కట్టించుకొని అపసవ్య విధానాలతో ఇపిఎఫ్ఒ తనకు తాను గందరగోళం సృష్టించుకొని కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లకు మానసిక ఆందోళనకు గురి చేస్తూ మోడీ ప్రభుత్వం వేధిస్తుందని విమర్శించారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 26న జరిగే ధర్నాలోపెద్ద ఎత్తున పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సిఐటియు సంపూర్ణ మద్దతునిస్తుందని అన్నారు. సత్వరమే పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, కార్మిక వ్యతిరేక నిర్ణయాలు చేస్తూ, వారితో పాటు ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని,
విజయవాడ-520010. ఫోన్: 9326716091.

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రక టన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)**

టూ :

**ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **శ్రీ షేక్ కరిముల్లా,** తండ్రి: షేక్ బయాజీద్ వలీ మరియు **శ్రీమతి బుష్రా ఇఫ్ఫాత్,** భర్త: షేక్ కరిముల్లా, యద్దనపూడి వారి వీధి, విద్యాధరపురం, విజయవాడ-12.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుట్‌పల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం. 151/2లో మొత్తం 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల విస్తీర్ణంలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-5 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.పై నాలుగు సరిహద్దుల మధ్య 1650 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.
**డిమాండ్ నోటీసు తేది: 01-02-2019,** **స్వాధీనత నోటీసు తేది: 14-05-2019**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **2) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. & ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **3) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **4) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, ఎఫ్ నెంబర్-301 2వ ఫ్లోర్ శ్రీ మారుతీ ప్లాజా,కానూరు,విజయవాడ-7, **5)శ్రీ యడ్ల వంశీ సాయి (దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: యడ్ల శ్రీను, **6) శ్రీ యడ్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు-విద్యా రుణం),తండ్రి:**వై సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్.నెం.236, 2వ అంతస్తు, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర,న్యూ పి&టి కాలనీ,పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్ ఏ:కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రెడిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం ఆర్.ఎస్.18/5, ఆర్ ఎల్ పీ.96/2011,ఆర్.ఎస్.18/5(పీ), ప్లాట్ నెం.11,12తో మొత్తం విస్తీర్ణం 476.66 చదరపు గజాల స్థలం: తూర్పు: యర్రంశెట్టి దేవి లలితాంబ ఆస్తి-78చ.అ, దక్షిణం: కలిదిండి వెంకాయమ్మ ఆస్తి-55చ.అ, పశ్చిమం: దేవరాజుగట్టు నాగశివకుమార్ ఆస్తి ఇతరులు-78చ.అ రోడ్డులో 58చ.అ పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం 476.66 చ.గ.లు లేదా 398.54 చ.మీ.ల విస్తీర్ణంలో 38 చ.అ.లు లేదా 31.77 చ.అ ఫ్లాండ్ యొక్క అవిభక్త పేర్కొనబడని ఉమ్మడి వాటా అన్ని సౌలభ్యం హక్కులతో కలిపి. షెడ్యూల్ బి: పైన పేర్కొన్న మొత్తం షెడ్యూల్-ఏ లో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో ఒక అపార్ట్‌మెంట్‌లు నిర్మించబడ్డాయి, దీనిలో ఫ్లాట్ నెం.301,2వ అంతస్తులో యడ్ల రామలింగేశ్వరి,భర్త:యడ్ల శ్రీను సేల్ డీడ్ నెం.7750/2012 తేదీ.05-11-2012,ఎస్.ఆర్.ఓ పటమట సరిహద్దులు: : తూర్పు:ఓపెన్ టూ స్కై,దక్షిణ:ఓపెన్ టూ స్కై,పశ్చిమ:ఓపెన్ టూ స్కై,ఉత్తరం:ఓపెన్ టూ స్కై(రోడ్ సైడ్). పైన ఉన్న నాలుగు సరిహద్దుల మధ్య 746చ.అ.,(ప్లింత్ ఏరియా 157చ.అ.,కామన్ ఏరియా 100చ.అ.అడుగులు,కార్ పార్కింగ్ ప్రాంతం దాని అన్ని సౌలభ్యం హక్కులతో.
**డిమాండ్ నోటీసు తేది: 02-03-2023** **స్వాధీనత నోటీసు తేది: 09-05-2023**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) కొప్పుల హారిక (దరఖాస్తుదారుడు), తండ్రి: వెంకట రత్నం, 2) కొప్పుల వెంకటరత్నం (సహ-దరఖాస్తుదారుడు),** తండ్రి: వెంకటరావు, 1-10-22/బి, యస్ 101, రిషివిల్లా అపార్ట్‌మెంట్స్, నజీర్‌పేట, సత్యసాయి నగర్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. **3) రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్ (సహ-దరఖాస్తుదారు/హామీదారు),** తండ్రి: నాగేంద్ర బాబు, ఫ్లాట్ నెం:సి1, 3వ అంతస్తు, శ్రీ పద్మజ టవర్స్, యం.పి దాస్ వీధి, క్రాంబే రోడ్, స్వాతి థియేటర్ పక్కన, భవానీపురం, విజయవాడ-12.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్, గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్, విజయవాడ పరిధి, భవానిపురం, యం.పి.దాస్ వీధి, ఆర్.యస్.నెం.72/2, డి.నెం.76-8/9-12జి, మొత్తం 517 చ.గ.లు లేదా 432.279 చ.మీ.లలో 31.00 చ.గ.లు లేదా 25.92 చ.మీ.ల అవిభాజ్యపు ఉమ్మడి వాటా ఈ దిగువ హద్దులలో **తూర్పు:** పిసిపాటి శ్రీమన్నారాయణ గారి ఆస్తి 55.10 అడుగులు, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు యం.పి దాస్ వీధి, ఏ మున్సిపల్ రోడ్ 82.08 అడుగులు, **పడమర:** క్రాంబే రోడ్, మున్సిపల్ రోడ్ 56.10 అడుగులు, ఉత్తరం: యస్.కె అలీ సాహెబ్ గారి ఆస్థి-82.08 అడుగులు. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 517 చ.గ.లు లేదా 432.2798 చ.మీ.లలో 31.00 చ.గ.లు లేదా 25.92 చ.మీ.ల ఉమ్మడి అవిభక్త వాటా గల స్థలం. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో ఆఫీస్ రూమ్ మరియు స్టోర్ రూమ్‌తో కూడిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్ "శ్రీ పద్మజ టవర్స్" పేరుతో మరియు శైలిలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్, తండ్రి: నాగేంద్ర బాబు గారికి చెందినది (వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2604/2007, తేది: 21.03.2007, యస్.ఆర్.ఓ జిల్లా రిజిస్ట్రేషన్ విజయవాడ) ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ కార్ పార్కింగ్ ఆస్థి మరియు పాత్‌వే స్థలం, **దక్షిణం:** ఈ దుకాణం మరియు కె.ఆర్ లింగప్రసాద్ గారి దుకాణం మధ్య గల ఉమ్మడి గోడ, బి.సునీత మరియు వి.సరస్వతి, **పడమర:** ఎగ్జిక్యూటెంట్ ఆస్తి, **ఉత్తరం:** ఎగ్జిక్యూటెంట్ ఆస్థి మరియు పాత్‌వే స్థలం యొక్క ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 271 చ.అ.ల ప్లింత్ ఏరియా, అన్ని సులభ హక్కులతో.
**డిమాండ్ నోటీసు తేది: 20-04-2022,** **స్వాధీనత నోటీసు తేది: 06-03-2023.**

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, హెచ్.నెం.బి-18,విజయనగర్,షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం గడగ్ జిల్లా,కర్నాటక, **3) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **4) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, ఫ్లాట్ నెం.యస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సి, యస్.బి.ఐ రోడ్డు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం వద్ద ఉన్న ఆర్ ఎస్.185/1ఏ మరియు 186/1ఏ లో 639 చ.గ మొత్తం విస్తీర్ణంలో 72 చ.గ అవిభక్త వాటా: తూర్పు: చిన్న సీతామహాలక్ష్మి స్థలం,దక్షిణం: పంచ్యాత్ రోడ్, పశ్చిమం: పంచ్యాత్ రోడ్, ఉత్తరం: కంటమనేని మాధవి లత స్థలము. షెడ్యూల్-బి: ఒక అసంపూర్తి ఫ్లాట్ ఎస్-1, "శ్రీ సాయి రెసిడెన్సీ" రెండవ అంతస్తులో 1149 చ.అ.ల ప్లింత్ వైశాల్యం మరియు షెడ్యూల్-ఏ లో చూపిన స్థలంలో నిర్మించబడిన 191 చ.అ సాధారణ ప్రాంతం: తూర్పు: ఓపెన్ టూ స్కై, తదుపరి ఫ్లాట్ ఎస్-2 దక్షిణం: ఓపెన్ టూ స్కై, పశ్చిమం: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: సాధారణ కారిడార్ మరియు ఓపెన్ టూ స్కై.
**డిమాండ్ నోటీసు తేది: 06-04-2021,** **స్వాధీనత నోటీసు తేది: 09-08-2021.**

**విషయం:** SARFAESI Act (Act 54 of 2002) **క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన పైన వివరించిన ఆస్థి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ బ్రాంచ్, సితార టవర్స్, యెన్ సి బి యెన్ కాలనీ, విజయవాడ-10.వారు సెక్షన్ 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ Act 2002.క్రింద తేదీన డిమాండ్ నోటీసు జారీచేసినారు అందులో నిర్మిత సమయంలో బకాయిలు చెల్లించమని కోరినారు.

మీరు తగు నోటీసుకు స్పందించనందున అధీకృత అధికారి సెక్షన్ 13(4) Act రీడ్ విత్ రూల్ 6/8 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు 2002, క్రింద ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

తగు ఆస్తులను స్వాధీనం చేసుకునపటికి మీరు బ్యాంకు కు బాకాయి చెలించలేదు కునుక మీ ఆస్తులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఈ-వేలం ద్వారా అమ్ముటకు అధీకృత అధికారి నిర్ణయించడమైనది. ఈ-వేలం సమయం, తేదీ, రిజర్వు ధర సర్వీస్ ప్రొవైర్ వివరములు విడిగా తెలియచేయబడును మీరు గనక బ్యాంకు కు బకాయ ,వడ్డీ, ఖర్చులు ఈ వేలం సమయం లోపు చెలించనట్లయితే ఈ-వేలం ప్రక్రియ ఆపబడును మరియు సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధముగా మీరు మీ ఆస్తిని రెడీమ్ చేసుకోవచ్చు.

తేది : 16-11-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# నష్టపరిహారం కోరుతూ రైతుల ఆందోళన

**ప్రజాశక్తి- కోడూరు :** పాలకాయతిప్ప, కోడూరు అవుట్ పాల్స్ స్లూయిస్ గేట్లు సరిగా లేనందున సముద్రపు ముంపుకు గురై నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని కోడూరు మండల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కోడూరు ఈస్ట్ ఛానల్ కాల్వల కింద ఉప్పు ముంపుకు గురై నష్టపోయిన రైతులు వారి సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ సోమవారం కోడూరు మండల తహసిల్దార్ శ్రీను నాయక్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సుమారు 4000 ఎకరాలలో నాట్లు వేసి నష్టపోతున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రెండుసార్లు నారు మడులు పోసి, నాట్లు వేశామని, ఇప్పటివరకు ఎకరానికి 15,000 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టి నష్టపోయామని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు. ముంపుకు ప్రధాన కారణమైన పాలకాయతిప్ప, కోడూరు అవుట్ పాల్స్ స్లూయిస్, నిర్మాణం సముద్రపు ఉప్పు నీటి తాకిటికి తట్టుకునే విధంగా సరికొత్త టెక్నాలజీని ఉపయోగించి చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆవులు బసవయ్య, రేపల్లె యోగ ప్రకాష్, రైతులు ఉల్లి రంగారావు, అడిసుమిల్లు సాయిబాబు, మల్లా వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ లాజర్, కొక్కిలిగడ్డ జ్యోతి, కంచర్లపల్లి సుధాకర్, గురువు శెట్టి శ్రీనివాసరావు అడుసిమిల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రైతులు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## సోషల్ మీడియాలో విమర్శలపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టిడిపి అవనిగడ్డ నియోజకవర్గం అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. సోమవారం పార్టీ కార్యాలయం దగ్గర నుండి రాజీవ్ సెంటర్ మీదుగా ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి మురళీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టిడిపి జనసేన అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు, కోడూరు నాగాలంక మోపిదేవి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు బండి శ్రీనివాసరావు, నడకుదుటి జనార్ధన్‌రావు, చల్లపల్లి సర్పంచ్ తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వృత్తి విద్య అందించాలి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :** వృత్తి విద్యా శిక్షకులు విద్యార్థులకు మెరుగైన వృత్తి విద్య అందించాలని సమగ్ర శిక్ష ఎ పి సి. రాములు నాయక్ సూచించారు. వృత్తి విద్యా శిక్షకులకు సమగ్ర శిక్ష ఏపీసీ కె. రాములు నాయక్ సోమవారం కార్యాలయంలో వత్తి విద్యలో అనుసరించాల్సిన అంశాలను బోధించారు. వృత్తి విద్యా శిక్షకులకు వృత్తి పట్ల ఉండవలసిన నిబద్ధత, వారి పనితీరుని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే అంశాల పై పలు సూచనలు చేశారు. అలాగే వారి పనితీరుని కూలంకుశంగా పరిశీలించి పలు సలహాలు అందించారు. ప్రతి వృత్తి విద్యా శిక్షకులు వారి పాటాశాలలో విద్యార్థులకు మెరుగైన వృత్తి విద్యను అందించాలని ఆదేశించారు. ఈ శిక్షణలో వత్తి విద్యా కోఆర్డినేటర్స్ భుజంగరావు, సాయిరాం, జిసిడిఓ సీతామహాలక్ష్మి, ఏ ఎస్ ఓ నగేష్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా, పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ ప్రారంభించారు. మండలంలోని గ్రామాల్లోని రైతులందరూ ఈ ధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో చలవాది రాజా గురవయ్య, బొప్పుడి శివరామకష్ణ, రాజాశేఖర్, జరుగు పూర్ణ, మండల వ్యవసాయ అధికారి మాధురి కిరణ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభిస్తున్న నాయకులు

## ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు

**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** విద్యార్థులు పరిశోధనలపై ప్రావీణ్యత పొందాలంటే సబ్జెక్టులపై మంచి అవగాహనతో పాటు మంచి నైపుణ్యతను కలిగి ఉండాలని పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఆర్ నాగరాజు తెలిపారు. సోమవారం కృష్ణా విశ్వవిద్యాలయం లో రసాయన విభాగంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఫార్మా రంగాల వైపు మెండుగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ డి రామశేఖర్ రెడ్డి ,రెక్టార్ ప్రొఫెసర్ బసవేశ్వర రావు, మరియు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ వీర బ్రహ్మచారి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు

**ప్రజాశక్తి-చల్లపల్లి :** టీడీపీ సభ్యత్వ నమోదుకు ప్రతి గ్రామంలో విశేష స్పందన లభిస్తోందని తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నూతన సభ్యులకు, రెన్యూవల్ చేయించుకున్న వారికి సభ్యత్వం కార్డులు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, ఎంపీటీసీ సభ్యులు రాజులపాటి అంకమ్మ, పైడిపాముల స్వప్న, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీ ఘోరీ, టీడీపీ గ్రామ అధ్యక్షులు కైతేపల్లి శ్రీనుబాబు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి : వంశీ

**ప్రజాశక్తి-గన్నవరం :** మల్లవల్లిలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు ఇచ్చిన జీవో రద్దు చేయాలనే ప్రయత్నాలను వెంటనే నిలిపివేసి,ఎంపిక చేసిన లబ్దిదార్లుకు బాపులపాడు తహసీల్దార్ కార్యాలయంలో సిద్ధంగా ఉన్న ఇళ్ల పట్టాలు తక్షణమే పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే డా. వంశీ కోరారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలం మల్లవల్లిలో పారిశ్రామి కవాడ ఏర్పాటుకు వీలుగా 2016 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో భూ సేకరణ చేయాలని నిర్ణయించారనీ, అప్పుడు స్థానిక శాసనసభ్యుడిగా ఉన్న తాను, స్థానిక టీడీపీ నాయకులు చెప్పడంతో రెవిన్యూ అధికారులు రీసర్వే నంబర్ 11 లో ఉన్న 1,466 ఎకరాలను సేకరించి మల్లవల్లికే చెందిన 1,924 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చేలా రెవిన్యూ అధికార్లు ఏర్పాట్లు చేశారని తెలిపారు. సరిగ్గా పట్టాల పంపిణీ జరిగే సమయంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వాటిని పంపిణీ చేయకుండా బాపులపాడు తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరిచారని వివరించారు. ఇప్పుడు వాటికి అవకాశం లేకుండా ఏకపక్షంగా ఏపీఐఐసీకు 100 ఎకరాలను అప్పగించే పనులు చేపట్టడం ఎంతమాత్రం సరికాదని, ఈ క్రమంలోనే రీసర్వే నెంబర్ 11 లో ఉన్న 100 ఎకరాలను సామాజిక అవసరాలకు రిజర్వు చేస్తూ చంద్రబాబు మంత్రివర్గంలో ఆమోదించి జీవో నంబర్ 456 ఉత్తర్వులు జారీ చేయించారని తెలిపారు. ప్రభుత్వం ఆలోచించి పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## బస్టాండ్‌ను ఆధునీకరించాలని వినతి

**ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడలోని ఆర్‌టిసి బస్టాండు విషయమై స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడే అవకాశాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అసెంబ్లీలో మాట్లాడతూ గుడివాడలో ఆర్‌టిసి బస్టాండ్ దుస్థితిని ఛాయా చిత్రాల ద్వారా చూపించారు. 20 ఏళ్లుగా ఆర్‌టిసి బస్టాండ్‌ను పట్టించుకోలేదన్నారు. చిన్నపాటి వర్షానికి బస్టాండ్ మునిగిపోతుందన్నారు. ఈ విషయమై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని బస్టాండ్‌లను ఆధునీకరిస్తామన్నారు.

**మహారాజశ్రీ గౌరవనీయులైన ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు**
**హెచ్.ఎం.ఒ.పి. నెం. 53/2023**

బిట్వీన్ :
గుజ్జు మహేష్ .....వాది
మరియు
గుజ్జు అలియాస్ ఇమ్మాడి వెంకటలక్ష్మి తిరుపతమ్మ .... ప్రతివాది

టు,
**ప్రతివాది : గుజ్జు అలియాస్ ఇమ్మడి వెంకటలక్ష్మి తిరుపతమ్మ** భర్త : మహేష్, వయస్సు : 26 సం.లు, వృత్తి : టైలర్, నివాసం : ఇ.నెం. 16-50, పాయకాపురం, న్యూరాజీవ్ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. సెల్ : 8919161112, 8341207116

**నోటీస్**

ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా పైన పేర్కొన్న కేసు హెచ్.ఎం.ఒ.పి. నెం. 53/2023 మీ భర్తగారైన గుజ్జు మహేష్ మీపైన విడాకుల కోసం కేసు వేసియున్నారు. ఈ కేసు నోటీసులు పంపినను మీరు స్వీకరించ నందున **వాయిదా తేది : 02-12-2024**న **ఉ.గం. 10.30 ని॥లకు** మీరు స్వయంగా గానీ మీ న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//

**బాజి జలావతి,**
**బి. అశోక్‌చక్రవర్తి**
ఖమ్మం అడ్వకేట్స్, ఖమ్మం.
ది.18.11.2024 సెల్ : 9296907753

**మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**
**O.S. No. 1105/2022**

*Between:*
Renduchintala Venkata Srinivasa Rao ***...Plaintiff***
AND
M/s. K.L.R. Estates & Developers, rep. by its Mg. Partner, K.V.Rambabu and Others ***...Defendants***

***D-3:*** K.Pradeep Raja, S/o. K.V.Rambabu, Hindu, Business, aged 37 years, D.No. 41-25-10, Byreddyvari Street, Krishnalanka, Vijayawada, Krishna District. ***...3rd Defendant***

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 05-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
09-11-24 అడ్వకేట్, రాజమండ్రి

## ఉచిత పశు వైద్య శిబిరం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వెణుతురు మిల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. శ్రీ విసినిగిరి బంగార్రాజు, మల్లీశ్వరి దంపతుల వితరణతో ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని ముఖ్య అతిధి లయన్ చెన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి ఎంజేఎఫ్ డీసీ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. 88 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి 12 వేల రూపాయల విలువ గల మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్లబ్ ప్రతినిధులు రావి కష్ణారావు, పెరుమాళ్ళు,వైపీసీ ప్రసాద్, విశ్వేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

**పేరు మార్పు**

వీరంకి మస్తానరావు, S/o సోంబాబు, 1/4, చేవెంద్ర, పెడన మండలం, కృష్ణాజిల్లా - 521001.

**వీరంకి మస్తానరావు** అనే నేను నా పేరును **వీరంకి మహేశ్వరరావు**గా మార్చుకున్నాను. అదే పేరు నా ఆధార్, నా పాన్‌కార్డులో నమోదయింది. కావున వీరంకి మస్తానరావు అయినా వీరంకి మహేశ్వరరావు అయినా నేను అని తెలియజేస్తున్నాను. ఇకపై నన్ను **వీరంకి మహేశ్వరరావు**గా పిలవాలని తెలియ జేస్తున్నాను.

ఇట్లు
**వీరంకి మస్తానరావు, S/o సోంబాబు,**
**1/4 చేవెంద్ర, పెడన మండలం,**
**కృష్ణాజిల్లా - 521001.**

**Dhanekula Institute**
**OF ENGINEERING AND TECHNOLOGY**
**(AUTONOMOUS)**
(Approved by AICTE, Affiliated to JNTU Kakinada)
NBA (ME, ECE, CSE & EEE) Accredited & An ISO 9001-2015 Certified
Ganguru, Vijayawada – 521 139 Ph.No. 9441675588, Web : www.diet.ac.in, **PGECET Code: DHAN1**

**M.Tech 'B' Category & Spot Admission Seats for the year 2024-25**

Applications are invited from eligible candidates for admission into M.Tech under Category "B" seats for the academic year 2024-25 and Vacancy arises in counseling for Spot Admissions.

M.Tech in Computer Science and Engineering
M.Tech in Environmental Engineering (CIVIL)

Eligible candidates to submit the applications along with proof of qualifications etc on or before 20.11.2024.

Sd/.
Date : **18-11-2024** **Principal**

కొనకళ్ళ నారాయణను కలిసి అభినందిస్తున్న బేగ్, రమణ తదితరులు

## ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్లకు పేరాబత్తుల సత్కారం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఎపిఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ల నారాయణను టిడిపి 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆర్టీసీ హౌస్‌లో కొనకళ్లను కలిసిన టిడిపి నాయకులు ఎంఎస్.బేగ్, పేరాబత్తుల రమణ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్.బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. పేరాబత్తుల రమణ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో దెబ్బతిన్న ఆర్టీసీని తిరిగి గాడిలో పెట్టగల సమర్థుడైన నాయకులు కొనకళ్ళ నారాయణ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, బూర కనకారావు, 48వ డివిజన్ నాయకులు ఉప్పాడి రాము పాల్గొన్నారు.

## డివైడర్ తగ్గింపునకు చర్యలు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక కొత్తపేట గణపతిరావు రోడ్డు నుండి తమ్మిన పోతరాజు రోడ్డులోకి వెళ్లే బస్సులు టర్నింగ్ తిరిగే దగ్గర ఇబ్బందిగా ఉండటంతో కొంత మేర తగ్గింపునకు తగు చర్యలు చేపట్టినట్లు 51, 53 డివిజన్ కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆ ప్రాంతాన్ని 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ పరిశీలించారు. నెహ్రూ బొమ్మ సెంటర్‌లోని డివైడర్‌ను కొంత భాగం తగ్గించి హైమాక్స్ లైట్ స్తంభాన్ని పక్కకి జరిపించేలా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ వెంకటేశ్వర రెడ్డి, డిఇ, ఎఇలతో ఇక్కడ ట్రాఫిక్ పరిస్థితులు వివరించి స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు బూర కనకారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు రూ.12 కోట్ల బోనస్

### కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** నాలుగు నెలల కాలానికి సంబంధించి పాడిరైతులకు రూ.12 కోట్ల మేర బోనస్‌ను అందచేయాలని యూనియన్ పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు చెప్పారు. 2024 – 2025 ఆర్థిక సంవత్సరంలో రెండో విడతగా ఈ బోనస్ ఇచ్చేందుకు నిర్ణయించామని తెలిపారు. సోమవారం పాలఫ్యాక్టరీలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తమ పాలకమండలి కృషిచేస్తున్నట్లు తెలిపారు. పాడిరైతులకు లీటర్‌కు రూ.100లు ఇవ్వాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని, అందుకే భారతదేశంలోనే ఏ యూనియన్ ఇవ్వని రీతిలో తాము పాడిరైతులకు బోనస్‌తో కలిపి రూ.91లు లీటర్‌కు అత్యధికంగా అందజేస్తున్నట్లు వివరించారు. ఆవు పాలు, గేదెపాలకు ఇచ్చే ధరలను పెంచామన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. వరదల సమయంలో పాలఫ్యాక్టరీకి నష్టం సంభవించినా వీరవల్లిలో ఏర్పాటుచేసిన కొత్త పాలఫ్యాక్టరీ ద్వారా పాల వినియోగదారులకు ఇబ్బంది కలుగకుండా పాలను సరఫరా చేశామని చెప్పారు. ఈ సమావేశంలో పాలఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, పలువురు యూనియన్ పాలకవర్గ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చలసాని ఆంజనేయులు

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

**విజయవాడ :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విజయవాడ లబ్బీపేటలోని బిషప్ హాజరయ్య బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు 'మాదకద్రవ్యాలు – బాలలపై ప్రభావం' అనే అంశంపై చిత్రలేఖనం (డ్రాయింగ్) పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ నుండి సబ్‌ఇన్‌స్పెక్టర్ జివివి.సత్యనారాయణ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించించడం వలన భవిష్యత్తు అంధకారం అవుతుందని, వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారన్నారు. పిల్లలు చదువుపై శ్రద్ధపెట్టి మంచిగా చదువుకోవాలన్నారు. చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి అనిక్షిత, రెండో బహుమతి సౌజన్య, మూడో బహుమతి కావ్య, అపర్ణకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మా హెబ్ తుల్లా బిషప్ హజరయ్య బాలికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎ.జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజయవాడ పడమటలంక లోని శ్రీ విజయభారతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'బాలలపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై చిత్రలేఖనం (డ్రాయింగ్) పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైల్డ్ ఎయిడ్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎ.గోస్వామి మాట్లాడారు. చిత్రలేఖన విజేతలకు బహుమతులందజేశారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మా హెబ్‌తుల్ లా, విజయభారతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శైలజ, ఉపాధ్యాయులు జి.సురేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయ సంచాలకుల వారి ఆదేశానుసారం పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వరోజు సోమవారం గ్రంథాలయ పితామవుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్యకు నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ గ్రంథాలయ ఉద్యమకారుల గురించి, గ్రంథాలయ స్థాపన నుంచి ఇప్పటివరకు అభివృద్ధి చెందిన విషయాలను, డిజిటల్ లైబ్రరీ గురించి విద్యార్థులకు తెలిపారు. అనంతరం జూనియర్, సీనియర్స్‌కు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం సాహితీ కార్యక్రమంలో భాగంగా ఫోర్సు పూసపాటి వేదాద్రి బాల సాహిత్యం, పిల్లల కథలు అనే అంశంపై మాట్లాడారు. బాలల కథలు, బాల సాహిత్యం ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని తెలియజేస్తూ బాలసాహిత్యం ఏ విధంగా ఉంటుందో వివరించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నాగేశ్వరావు, వడ్డేపల్లి శ్రీనివాసరావు, బత్తుల బ్రహ్మయ్య, పసుపులేటి శ్రీను, శ్యామల, మల్లిక, రమేష్, సత్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు. **మైలవరం :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు మీకు నచ్చిన జాతీయ నాయకుల అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథాల సిబ్బంది తెలిపారు. అనంతరం విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు టి.తిరుమల, ఎస్ఎస్‌కె, వివేకానంద పాఠశాల చెందిన ఉపాధ్యాయులు డి.వెంకటలక్ష్మి, కృష్ణకుమారి, విద్యార్థులు, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు. **గంపలగూడెం :** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గంపలగూడెం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఇన్చార్జి సుంకర నాగేశ్వరరావు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు అనుబోతు నాగేంద్రం ఉన్నారు. పెనుగలను గ్రంథాలయ శాఖలో విద్యార్థులకు చిత్రలేఖను పోటీలు నిర్వహించినట్లు ఇన్చార్జి శ్రీలత తెలిపారు. గ్రామానికి చెందిన కొందరి సహకారంతో నిర్వహించినట్లు తెలిపారు. **విజయవాడ :** పిల్లలు చిన్న వయసు నుంచి మంచి ఆహారం తీసుకోవాలని నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ అన్నారు. నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో నీతోడు మానసిక వికాస కేంద్రంలో సోమవారం మాల్ న్యూట్రిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్న కుమార్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ కలిగి నడుచుకోవాలని సూచించారు. పిల్లలు మంచి ఆహారం తీసుకుంటేనే రేపటి తరంలో కూడా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం నూజివీడు సెమినారీ డైరెక్టర్ ఫాదర్ రాయన్న రాగి పిండి, బెల్లం మంచి పౌష్టికాహారం అని అవి తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి తరం పిల్లలు జంక్ ఫుడ్‌కి అలవాటు పడి అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. తల్లిదండ్రులే పిల్లలకు మంచి ఆహారం అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాన్‌బాస్కో లెర్నింగ్ సెంటర్ ప్రోగ్రాం మేనేజర్ అయినా ఎమ్‌డి వసంత కుమారి, నర్స్ సునీత, టీచర్స్ పావని, రమ్య, ఆషా, సుభాషిణి, రెబక, సుజాత, శ్రవణ్, అలఫోన్స్, మాల్ న్యూట్రిషన్ కుటుంబసభ్యులు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి గ్రంథాలయంలో విద్యార్థులకు వక్తత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భౌతిక శాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహీత అయిన ఐన్‌స్టీన్ ప్రపంచ శాంతి దూతగా కీర్తి గడించిన వ్యక్తి అని కొనియాడారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డి.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఎ.నరసింహారాజు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ శాఖ గ్రంథాలయంలో కాకతీయ స్కూలు విద్యార్థులకు క్విజ్ పోటీ మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమాన సంఘ ఉపాధ్యక్షులు వడ్డెల్లి సాంబ శివరావు, నందిగామ శాఖ గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

విజయవాడలోని బిషప్ అజరయ్య పాఠశాలలో నిర్వహించిన వారోత్సవాల్లో విద్యార్థులు

## జిల్లా టైక్వాండోలో ఏకత్వ విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాశక్తి - నందిగామ,వీరులపాడు :** జిల్లాస్థాయి టైక్వాండో పోటీల్లో ఏకత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని పాపులర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో మొత్తం మూడు బంగారు పథకాలు, 9 రజత పథకాలు, ఆరు కాంస్య పథకాలతో అబ్బుర పరిచారుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ సూర్యవతి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ అమరనేని రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ తైక్వాండో వంటి క్రీడలు విద్యార్థుల ఆత్మరక్షణకు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. మానసికంగా ఉల్లాసంగాను శారీరకంగా దృఢంగా ఉండటానికి వ్యాయామం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని అన్నారు. టైక్వాండో శిక్షకులు తండు రత్నకాంత్‌ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఫౌండర్ డైరెక్టర్స్ అమరనేని మనోజ్, కార్తీక్, సింధూర, శాంతి, వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** మైలవరం ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాదు ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పిడి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ కూనప రాజుపర్వ నాగులూరు, రంగాపురం, రెడ్డిగూడెంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతుల నుంచి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. 75 కిలోల బస్తా ధాన్యం సాధారణ రకానికి రూ.1725లు, గ్రేడ్ ఏ రకపు ధాన్యానికి రూ.1740లను కనీస మద్దతు ధరగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్‌ఎ సుశీలదేవి, కూటమి నాయకులు రామినేని వీరస్వామినాయుడు, అశోక్ రెడ్డి, కాంతారావు, కిరణ్ కుమార్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య దర్శించుకున్నారు. ఆలయ ఇఇ కెవిఎస్ కోటేశ్వరరావు స్వాగతం పలికి దర్శనం కల్పించారు. తెలంగాణ దేవాదాయ శాఖ అదనపు కమిషనర్, చీఫ్ ఇంజినీర్, సీనియర్ ఇంజినీర్, స్థపతి, బృందం దుర్గమ్మను దర్శించుకున్నారు. ద్రాక్షారామంకు చెందిన కొమ్ముల స్వామి నాయుడు, కుటుంబ సభ్యులు సోమవారం అమ్మవారి అలంకరణ నిమిత్తం ఆలయ అధికారులను కలిసి 1,300 గ్రాముల బరువు కలిగిన వెండి కిరీటాన్ని కాను కగా అందజేశారు. వీరికి ఆలయ అధికారులు దర్శనం కల్పించి, వేదార్వచనం చేయించి, శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

## పత్తికి మద్దతు ధర కల్పించాలి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కార్యాలయంలో సోమవారం జగ్గయ్యపేట వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ వెంటనే జగ్గయ్యపేటలో సిసిఐ (పత్తి కొనుగోలు కేంద్రం) ఏర్పాటు చెయ్యాలని, 7521 క్వింటాకు మద్దతు ధర రైతులకు కల్పించాలని కోరారు. సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారి చేతిలో 4 వేలకో, 5 వేలకు దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఇష్టానుసారంగా అమ్ముకుం టున్నారన్నారు. పేటలోనే రైతులు పత్తిని అమ్ముకునే విధంగా సిసిఐ కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

• 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవి కుమార్, ఎం.సాయిబాబు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)** : 108 అంబులెన్స్ వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లేకుంటే సమ్మెకు దిగుతామని 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి హెచ్.రవి కుమార్, ఎం.సాయి బాబు లు స్పష్టం చేశారు.108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా సి హెచ్.రవి కుమార్, ఎం.సాయి బాబు లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 108 అంబులెన్స్ సర్వీస్ లోని ఉద్యోగులు సమస్యలు పరిష్కరిం చమని కోరుతూ గత కొద్ది రోజులుగా యాజమాన్యం కు,అధికారులకు వినతి అందించి శాంతియుతంగా పలు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి యాజమాన్యం కానీ, ప్రభుత్వ అధికారులు కానీ సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టలేదన్నారు. తమ సమస్యలు పరిష్కరిం చాలని, లేనిపక్షంలో తప్పని పరిస్థితుల్లో ఈ నెల 25 తరువాత ఏ క్షణమైనా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి 108 అంబులెన్స్ వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 108 వ్యవస్థలో రోజుకు 3షిఫ్ట్ లలో 8గంటల పనివిధానం అమలు చేయాలన్నారు.108 సర్వీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్ మార్కులు అందించాలని, వైద్య ఆరోగ్య శాఖలో ఈ ఎం టి పోస్ట్ ల నియామకాల్లో 108 లో పనిచేస్తున్న ఈఎంటిలను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కి వినతి పత్రం అందజేశారు. సిఐటియు, నాయకులు బూర సుబ్ర మణ్యం, టి.చంద్రపాల్‌లు సంఘీ బావం తెలిపిన ఈ నిరసన కార్యక్రమంలో 108 'ఉద్యోగుల సంఘ నాయకులు డి.శ్రీ హరి, శాం కిరణ్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

## చేనేతను ప్రోత్సహించాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)** : ప్రభుత్వ ఉద్యోగుల ందరూ ఆప్కో చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఆప్కో చేనేత వస్త్రాల ప్రదర్శన విక్రయశాలను జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్వో కే చంద్రశేఖర రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రభుత్వ ఉద్యోగులు చేనేత దినోత్సవంగా పాటించాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. తద్వారా చేనేత రంగానికి, చేనేత కార్మికులకు ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఆప్కో చేనేత వస్త్రాల ప్రదర్శన విక్రయశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఉద్యోగులతో పాటు ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడి సాయి ప్రసాద్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. లయన్ రావి కష్ణా రావు ఆర్థిక సహాయంతో 68 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లోని 42 మంది విద్యార్థులకు, గుడ్లవల్లేరు 1 పాఠశాలలో 10, ఎస్ ఇ ఆర్ ఎం హై స్కూల్ నందు 16 మంది విద్యార్థులకు గాను 17వేల రూపాయల విలువ గల కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. డీసీ ఫర్ విజన్ శ్రీనివాసరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు శశికళ, లయన్స్ సభ్యులు పెరుమాళ్ళు, వైపీసీ ప్రసాద్, గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, పి. విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు అందజేత

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు యాడ్ ఆన్ కోర్స్ ఆర్ట్ ఆఫ్ గార్మెంట్ పేరుతో ఆగస్ట్ నెల నుంచి నిర్వహించిన టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన విద్యార్థులు 25 మందికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి సర్టిఫికెట్లు అందజేశారు. స్థానిక సెయింట్ ఆన్స్ వద్ద గల ఆదర్శ మహిళా సంఘం సహకారంతో ఈ కోర్సు నిర్వహించగా సురేఖ విద్యార్థులకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ ఉమారాణి తెలిపారు. కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు డి రాజ్యలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు ఫార్మసీ విద్యార్థులకు బహుమతులు

బహుమతులు సాధించిన విద్యార్థులు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు అధ్యాపకు రాలు ఈ నెల 15, 16 వ తేదీలలో కాకినాడలోని ఆదిత్య ఫార్మశి కళాశాలలో నిర్వహించిన జాతీయ సదస్సులో పాల్గొని విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ లక్ష్మణరావు సోమవారం తెలిపారు. ఈ సదస్సు 'కంప్యుటేషనల్ ఏడ్వన్స్మెంట్ ఇన్ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఫార్మాస్యూటికల్ ఎక్సలెన్స్' అనే అంశం పై నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొని అధ్యాపకురాలు టి. కుందన, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓరల్ ప్రెసెంటేషన్ ను ప్రదర్శించి మూడవ బహుమతి గెలుచుకున్నారన్నారు. బి. ఫార్మశి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సైంటిఫిక్ మోడల్ ప్రదర్శన చేసి వైశరణ్య తదితరులు రెండవ బహుమతిని, ఎస్.కె. బాజీమా తదితరులు మూడవ బహుమతుని, గెలుపొందారన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రలతో పాటు మేమేంటో ఇచ్చి బాహుకరించి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మణ రావు, అధ్యాపకులు డా. ఎస్.కె. అమీనాభి, డా పి. రవీష, డా. టి. ప్రశాంతి, డా. టి. బాలకష్ణ, బి. సత్య శ్రీ, టి. శ్రావణి, డా. ఎ. సాయి దాత్రి, డా. వి. రజిని, పి ఎల్. వినోద్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

## వల్లూరుపాలెం పిఎసిఎస్‌కు ప్రథమ స్థానం

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : జాతీయస్థాయిలో పిఎసిఎస్‌ల కంప్యూటరీకరణ ప్రక్రియలో భాగంగా వల్లూరుపాలెం పిఎసిఎస్ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని కష్ణాజిల్లా సహకార అధికారి కే. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అఖిల భారత వారోత్సవాల్లో భాగంగా సోమవారం వల్లూరు పాలెం పిఎసిఎస్ వద్ద గుడివాడ విభాగ అధికారి వివి. ఫణికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సహకార వారోత్సవ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి సిబ్బందిని అభినందించారు. సహకార సంఘాలు చేపట్టవలసిన వివిధ వ్యాపార, సేవ కార్యక్రమాలు సభ్యులకు తెలిపారు. కష్ణాజిల్లా ముఖ్య సహకార కేంద్ర బ్యాంకు కార్యనిర్వహణ అధికారి ఏ.శ్యామ్ మనోహర్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. వల్లూరుపాలెం పిఐసిఎస్ రాష్ట్రంలోనే కంప్యూటరీకరణ ప్రక్రియలో మొదటి స్థానం పొంది మిగిలిన పిఎసిఎస్ లకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. వివిధ సహకార సంఘాల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. వల్లూరు పాలెం సహకార సంఘం ముందంజలో ఉండడానికి విశేష కషి చేసిన సంఘ ముఖ్య కార్యనిర్వహణాధికారి తోట బాలకష్ణ, బ్యాంక్ సూపర్వైజర్ ఈ. శివ నాగరాజు, పిఐసి బాసర అలంకార్లను శాలువాలు,పూల బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ అభివద్ధి కార్యక్రమాల బ్రోచర్లను విడుదల చేశారు.

## కార్మికుల సమస్యలపై సిఐటియు వినతి

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-విజయవాడ** : మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటమే మార్గమని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ నగర కమిషనర్ ధ్యానచంద్రకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ టి ప్రవీణ్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలు సార్లు వినతిపత్రాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న ఇంజనీరింగ్ సెక్షన్, వాటర్ సెక్షన్, పార్కులు సెక్షన్, మెకానికల్ సెక్షన్, స్ట్రీట్ లైటింగ్ సెక్షన్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ సమస్యల మీద జీతాలు పెంచాలని కోరారు. కార్మికులను బదిలీ చేయడం ఆపాలని, అలాగే కొత్తగా రిక్రూట్మెంట్ చేసుకొని వారిని ఆయా వార్డులకు బదలాయించి, కార్మికులను భర్తీ చేయాలని కోరారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ కార్మికులకు చెల్లించాల్సిన వేతన బిల్లులు చేశామన్నారు. అలాగే ఆదివారం సెలవు ఇచ్చే అంశం పరిశీలనలో ఉందన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ నగర కోశాధికారి డి. స్టీఫెన్ బాబు , పార్క్ సెక్షన్ కార్యదర్శి టి చిన్న, వాటర్ సెక్షన్ ఎం దుర్గారావు, డ్రైనేజీ సెక్షన్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 'కొమ్మారెడ్డి' స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**ప్రజాశక్తి-కోడూరు** : కరాటే ఇండియా అర్గనైజేషన్ అనుబంధ సంస్థ అయిన స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి ద్వితీయ స్థానం సాధించినట్లు కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనగా తమ విద్యార్థిని పి. యోక్షిత (5వ తరగతి) 14 సంవత్సరాల లోపు కటా విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచి ద్వితీయ స్థానం సాధించిందన్నారు. అంతేకాకుండా హైదరాబాద్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినిని స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ, స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు , కరాటే కోచ్ యస్. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## చిత్ర లేఖనం పోటీల్లో 'సెయింట్ జాన్స్' విద్యార్థుల సత్తా

**ప్రజాశక్తి-గన్నవరం** : బాలల దినోత్సవం సంద ర్భంగా విజయవాడలో నిర్వహించిన డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ కళాశాల విజయవాడ వారు సయుక్తంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ తెలిపారు. వారిలో 9వ తరగతి చదువుతున్న డి. తనిష్క సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని, 7వ తరగతి చదువుతున్న టి. వేదశ్రీ కావ్య జూనియర్ విభాగంలో జూనియర్ తతీయ స్థానాన్ని, 5వ తరగతి చదువుతున్న కె. రిషీ ప్రియా సబ్ జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని పొందారన్నారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు డి. శ్రీనివాసరావును అభినందించారు.

## ఎస్ఆర్‌జిఇసి విద్యార్థినులకు బహుమతులు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : జెయన్‌టి యూనివర్సిటీ కాకినాడ వారు రైస్ కష్ణ సాయి ప్రకాశం ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఒంగోలులో ఈ నెల 16,17 వ తేదీలలో నిర్వహించిన అంతర్ కళాశాలల కబడ్డీ మహిళల పోటీలలో గుంటూరుకు చెందిన సెయింట్ మెరిస్ ఇంజనీరింగ్ కళాశాలపై తమ కళాశాల విద్యార్థినీలు 33-21 పాయింట్లుతో గెలపొంది ప్రథమ స్థానం సాధించారని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల-(ఎస్ఆర్‌జిఇసి) ప్రిన్సిపాల్ డా.బి కరుణకుమార్ తెలిపారు. ఈ కబడ్డీ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనపర్చి టీమ్ విజయానికి దోహద పడిన కోట అనిత, కె.పూజిత విధ్యార్థినులు యూనివర్సిటీ టీమ్ కు సెలెక్ట్ అయ్యారన్నారు. ఈ నెల 26 నుంచి 30 వరకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ కొట్టాయంలో జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ బహుమతులు సాధించిన క్రీడాకారులను, కళాశాల వ్యాయామ అధ్యాపకులను ఎమ్.శివశంకర్, జి.వెంకటేష్ వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి.కోదండ రామారావు, డా.యం.అర్.సి హెచ్ శాస్త్రి, అడ్వైజర్ టూ ది మేనేజ్మెంట్ డా. పి రవీంద్రబాబు, హెచ్ఒడిలు అభినందించారు.

## బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే చర్యలు

**ప్రజాశక్తి - కంచికచర్ల :** లైసెన్సు పొందిన మద్యం దుకాణాల నుండి బెల్టు షాపులకు మద్యం సరఫరా జరిగితే అట్టి విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. సోమవారం సాయంత్రం కంచికచర్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. వీరులపాడు మండలంలో పలు గ్రామాలు తెలంగాణ రాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నాయని ఆయా గ్రామాలకు వచ్చే రహదారుల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి అక్రమ మద్యం రవాణా జరగకుండా చూస్తున్నామని తెలిపారు. బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తే పట్టుబడిన బెల్టు షాపు విక్రేతలతో పాటు మద్యం సరఫరా చేసిన షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని, బెల్టు షాపులు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని తరచూ పట్టుబడిన వ్యక్తులపై

మీడియాతో మాట్లడుతున్న ఈడీ రాహుల్ దేవ్ శర్మ

చట్టపరమైన తీవ్ర చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. తమ పరిధిలో ఇప్పటివరకు అక్రమ మద్యం అమ్మకాలకు సంబంధించి 800 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ శివ, సీఐ అప్ర పున్నీసా బేగం, ఎస్సై గాలిబ్ సాహిబ్ తదితరులు పాల్గొన్నారు.

## బైండింగ్ మిషన్ వితరణ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని సీతారాంపురంలో ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థుల పాఠశాల భవిత సెంటర్‌కు జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. సోమవారం జగ్గయ్యపేట నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్‌కు స్పైరల్ బైండింగ్ మిషన్‌ను జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు, ఎంఇఒ ఎల్.చిట్టిబాబు, ఎస్ఐ జి.రాజు చేతుల మీదగా సెంటర్ ఉపాధ్యాయురాలు ఉదయలక్ష్మికి అందజేశారు. భవిత సెంటర్లో ఫిజియో థెరపీ చేయించుకునేందుకు వచ్చిన దివ్యాంగులతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిఎంపిఎ ప్రధాన

మిషన్ అందజేస్తున్న సిఐ వెంకటేశ్వర్లు

కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు, పీఆర్వో మెటికల శ్రీనివాసరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఎపిఎంపిఎ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, కార్యదర్శి గడ్డం రాంబాబు, కోశాధికారి యండ్రాతి రాకేష్, సీనియర్ పాత్రికేయులు పివిఎస్ఎల్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రతే పోలీస్ ధ్యేయం : సిఐ

**ప్రజాశక్తి- నందిగామ :** ఈవ్ టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆడపిల్లల భద్రతే ప్రధాన ధ్యేయంగా పోలీసు పనిచేస్తుందని నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు తెలిపారు. సోమవారం దీక్ష జూనియర్ కాలేజ్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి ఫేక్ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## బాలోత్సవంలో జానెట్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** అమరావతి బాలోత్సవం ఏడో పిల్లల పండుగ వేడుకల్లో జానెట్ హైస్కూల్ కేతనకొండ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. బాలోత్సవంలో భాగంగా మట్టితో బొమ్మలు పల్లె వాతావరణం సీనియర్ విభాగంలో ఎన్.వెంకట సునీత (8వ తరగతి) అనే విద్యార్థిని మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. మరొక విద్యార్థి (3వ తరగతి) ఎం.మనోజ్ కుమార్ రైమ్స్ ఇంగ్లీష్ సబ్ జూనియర్స్ విభాగంలో ఐదో స్థానాన్ని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా తమ విద్యార్థుల ప్రతిభను జానెట్ స్కూల్ డైరెక్టర్ నలకుర్తి ఇమ్మానియేల్, ప్రధానోపాధ్యాయురాలు మేకపోతుల స్వాతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘర్షణ విషయమై 30 మందిపై కేసు

**ప్రజాశక్తి - కంచికచర్ల :**
కంచికచర్ల మండలం పెండ్యాలలో జరిగిన ఘర్షణకు సంబంధించి ఇరు వర్గాలకు చెందిన 30 మందిపై కేసులు నమోదు చేసినట్లు కంచికచర్ల ఎస్ఐ బోనగిరి రాజు తెలిపారు. పెండ్యాలలో ఆదివారం నయీముద్దీన్ అనే వ్యక్తి బైక్‌పై కాలనీలోని తన ఇంటికి వెళుతుండగా బుడేఖాన్ ఇంటి వద్దకు వచ్చేసరికి, మలక్ బషీర్ కారు డ్రైవర్ సలీం, నయిముద్దీన్ బైకుకు కారు అడ్డుపెట్టి ఆపి సలీం నయీముద్దీన్‌ను అసభ్యకర పదజాలంతో దూషించాడు. చుట్టుపక్కల వారు వచ్చి కేకలు వేయగా సలీం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ విషయం గురించి నయీముద్దీన్ అతని తమ్ముడైన షేక్ షబ్బీర్ భాష, అదే గ్రామానికి చెందిన దిలావర్, జమీల్ అహ్మద్ అనే వారితో కలిసి ఫిర్యాది ఇంటి వద్ద ఉన్నారు. ఉదయం జరిగిన గొడవ కారణంగా మలక్ బషీర్ అతని డ్రైవర్ సలీం మరికొంతమంది అనుచరులతో వచ్చి కర్రలతో నయీముద్దీన్, అతని తమ్ముడు సబ్బీర్ పాషా, దిలవర్, జమీలహ్మద్ మీద ఘర్షణలు, తోపులాటలకు దిగారు. దీంతో ఇరువర్గాలు ఘర్షణ జరగడంతో పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి నయీముద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మలక్ బషీర్ తదితరులు 15 మందిపై, జావెద్ ఆలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు షేక్ దిలావర్ తదితరులు 15 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## సైన్స్ ఎగ్జిబిషన్లో సఫాన్ షబాజ్‌కు బహుమతి

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ పల్లగిరి శ్రీ విద్యాలయం సిబిఎస్‌సి (ఎనిమిదవ తరగతి) సీనియర్ కేటగిరి నుంచి అమరావతి బాలోత్సవ సైన్స్ ఎగ్జిబిషన్లో (హ్యూమన్ బెల్లీ ఫ్యాట్ రిమూవల్ డిటెక్స్ వాటర్) నందిగామకు చెందిన సఫాన్ షబాజ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. 2023లో నలంద స్కూల్లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో జాతీయస్థాయిలో ఎంపిక అయి ఢిల్లీ స్థాయిలో ప్రథమ బహుమతి పొందాడు. ఇదే సంవత్సరం ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాడు. వివిఐటి (నంబూరు)లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో జూనియర్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. విజయవాడ సిద్ధార్థ కాలేజీలో 17వ తారీకు జరిగిన సైన్స్

ఎగ్జిబిషన్లో మొదటి స్థానం పొందాడు.

## రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి

**ప్రజాశక్తి - విజయవాడ :** స్థానిక 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో దెబ్బతిన్న రిటైనింగ్ వాల్స్ నిర్మాణపు పనులను పూర్తి చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తన డివిజన్ పరిధిలో అపరిష్కృతంగా నిలిచిపోయిన పలు సమస్యలను వినతిపత్రం రూపంలో నగర కమిషనర్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ డివిజన్‌లోని కొండ ప్రాంతంలో దెబ్బతిన్న మెట్ల ల్యాండింగ్, ర్యాంపులు, నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. మెట్ల నిర్మాణం పూర్తయిన ప్రాంతంలో సైడ్ ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ...సత్వరమే 50వ డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తామన్నారు.

**వేతనాలు వెంటనే చెల్లించాలి :** శానిటేషన్ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని సత్యబాబు కోరారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో కార్మికుల సంఖ్యను అవసరానికి అనుగుణంగా పెంచాలన్నారు. జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికులకు చెల్లించవలసిన 12 శాతం ప్రావిడెంట్ ఫండ్ కార్మికుల బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేలా ప్రైవేటు కాంట్రాక్టు సంస్థలపై తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు హామీనిచ్చారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చండి : ఎంఎల్‌ఎ

**ప్రజాశక్తి - మైలవరం :** పేదల పక్షపాతిని అని ప్రచారం చేసుకున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని స్థానిక ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎపి రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం పక్కా గృహాల నిర్మాణాల గురించి ప్రసంగించారు. సకాలంలో బిల్లులు చెల్లింపు చేయని కారణంగా పేదల పక్కా గృహాలు అసంపూర్తిగా నిలిచాయన్నారు. గ్రామాల్లో ఎంతోమంది ప్రజలు తమకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరినట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.6 కోట్లు పైగా పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

## ముక్త్యాల లిఫ్ట్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకోవాలి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** ముక్త్యాల లిఫ్ట్ స్కీమ్ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించి, అంచనాలు తయారు చేయించి రైతులను ఆదుకోవాలని జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గ రైతులకు సాగు నీరు అందించడం కోసం గతంలో టిడిపి ప్రారంభించిన ముక్త్యాల లిఫ్ట్ స్కీంను గత వైసిపి ప్రభుత్వం పేరు మార్చి, స్థలం మార్చి ఆర్భాటాలు చేయడం తప్ప పనులేమీ చేయలేదని అన్నారు. అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామం వద్ద 80 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారి కాలంలో పోలంపల్లి ప్రాజెక్టు నిర్మించిందని అన్నారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం వికాస్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం ఎస్ఐ మోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ బాధ్యతలను తెలుసుకొని గౌరవంగా జీవిస్తూ తాము కోరుకున్న ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

## కోటి క్లాసిక్ జిమ్ ప్రారంభం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో ఐసిఐసిఐ బ్యాంక్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కోటి క్లాసిక్ జిమ్‌ను టిడిపి జాతీయ కోశాధికారి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ శరీర దారుఢ్యానికి జిమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జిమ్‌కి వెళ్లడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలివ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక సిపిఐ నాయకులు పాత మునిసిపల్ కార్యాలయంలో ఉన్న సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.

## పాఠశాలల పనివేళలు మార్చొద్దు

**ప్రజాశక్తి - నందిగామ :** ఉన్నత పాఠశాలల పని వేళలు మార్పు చేసే విధానాన్ని అధికారులు ఉపసంహరించుకోవాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, కోసూరి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత అధికారులు ఉన్నత పాఠశాల పనివేళలు ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం 5 గంటల వరకు పైలట్ ప్రాజెక్టుగా నెల్లూరు జిల్లాలో అమలుపరచి తగనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసేందుకు పునరాలోచించాలని వారు కోరారు. గతంలో పని వేళలు 9:45 నుండి 4:40 పై విద్యార్థుల, తల్లిదండ్రుల అభిప్రాయాలకు అనుగుణంగా అందిన ఫిర్యాదులను సమీక్షించి 9 నుంచి 4 వరకు పనివేళలు సవరించినట్లు తెలిపారు. డ్రాపవుట్ల శాతం పెరుగుతుందని జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ, ప్రధాన కార్యదర్శి కోసూరి రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సొలా రాఘవ రాజు కోరారు.

## స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని వినతి

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** మూలపాడు గ్రామంలోని ఎస్సీ స్మశాన వాటిక ఆక్రమణలకు గురికాకుండా, చుట్టూ ప్రహరీ కట్టించి, మెరక తోలించి, సిఎస్ఆర్ నిధులతో పూర్తి చేయించాలని కలెక్టర్‌కు మూలపాడు గ్రామ ఎస్సీ సామాజిక వర్గ స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ స్మశాన అభివద్ధి కమిటీ చైర్మన్ సిహెచ్.దాసు మాట్లాడుతూ మూలపాడు గ్రామంలో 100 సంవత్సరాల క్రితం రెండు ఎకరాల 42 సెంట్లు స్మశాన వాటిక కొరకు ఎస్సీ సామాజిక వర్గానికి స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. ఇది పూర్తిగా పల్లపు ప్రాంతం పైగా చుట్టూ రక్షణ లేదని తెలిపారు. ఈ మధ్యనే విద్యుత్ ఉన్నతాధికారులు సిఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లు కలెక్టర్‌కు అందించడంతో, ఈ నిధుల నుండి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలంలో శుభ్రం చేయాలి

**ప్రజాశక్తి - విస్సన్నపేట :** విస్సన్నపేటలో గత ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ ఇళ్ల స్థలాలను వెంటనే శుభ్రం చేయించాలని సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లస్థలాల్లో పిచ్చి చెట్లు వివిధ రకాల మొక్కలు పెరిగిపోవడంతో కొందరు అసాంఘిక కార్యకలాపాలకు కొందరు పాల్పడుతున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాల ప్రాంతంలో ఉపాధి హామీ పనుల ద్వారా శుభ్రం చేయించాలని లబ్ధిదారులకు త్వరగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ప్రజాశక్తి - విస్సన్నపేట :** రైతులకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక సుందరయ్య భవనంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ పులిబళ్ళ ఏడుకొండలు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు 48 గంటల్లో డబ్బులు రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రైతు కొనుగోలు కేంద్రాలు ఆర్‌బిఐలో కొత్త సంచులు ఇవ్వాలని కాటా కూలి ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. రైతు, కౌలు రైతులకు ప్రభుత్వం 24 34 సైజు గల పట్టాలను మంజూరు చేయాలని మూడు వంతులు ప్రభుత్వం ఒక వంతు రైతుకు సబ్సిడీ రూపంలో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## నిరుద్యోగులకిచ్చిన హామీ నెరవేర్చాలి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఎన్నికల సందర్భంగా ప్రచార సమయంలో కూటమి తరుపున పోటీ చేసిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ ఆయన తనయుడు వెంకట్ రామ్ యువతకు ఓటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేవదాయ శాఖ పరిధిలో గల మోపిదేవి దేవస్థానంలో ఖాళీగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగాలను ఇప్పిస్తామని హామీ ఇచ్చినందున తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలని వైసిపి అభిమాని యువ న్యాయవాది బడే గౌతం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనంతరం బుద్ధప్రసాద్ గెలుపు కోసం అహర్నిశలు కషి చేసిన యువకులకు మాత్రం మొండిచేయి చూపిస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగాల ఊసే ఎత్తకపోవడంతో యువకులు తీవ్ర నిరాశ చెందుతున్నా రన్నారు. దేవ స్థానంలో ఖాళీగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగాలను అర్హులైన వారికి ఇవ్వాలని కోరారు.

## త్వరలో షాపింగ్ కాంప్లెక్స్, గదులు నిర్మాణం

**ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవిలో ఉన్న వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పార్కింగ్ స్థలంలో రెండు కోట్ల 75 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణపు పనులను త్వరలో ప్రారంభించనున్నారు.ఈ మేరకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ నిధులతో నిర్మించనున్న కట్టడాలకు సంబంధించిన స్థలంలో సోమవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావుతో కలిసి దేవాదాయ శాఖ డీఈ దండు గోపాలకష్ణరాజు మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఈ గోపాలకష్ణరాజు మాట్లాడుతూ, దేవస్థానం నిధులతో నిర్మించబోయే నూతన భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ లో 10 షాపులు, భక్తుల సౌకర్యార్థం 20 గదులు నిర్మించనున్నట్లు వెల్లడించారు. సంవత్సరం లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించినట్లు గోపాలకష్ణరాజు తెలిపారు.

## ఇబ్రహీంపట్నంలో అఘోరి హల్‌చల్

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలవాలంటూ హడావుడి చేస్తున్న అగోరి సోమవారం ఇబ్రహీంపట్నంలో హల్‌చల్ చేసింది. కారులో నుండి బయటకు రాకుండా కారులోనే పూజలు చేస్తుందంటూ స్థానిక ప్రజలు రోడ్డుపై కారుకు అడ్డంగా గుమిగూడారు. దీంతో ఈ ప్రచారం చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో అగోరిని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు ఇబ్రహీంపట్నం రావడంతో ఇబ్రహీం పట్నం రింగ్ సెంటర్లో దాదాపు గంటపాటు హడావుడి కొనసాగింది. విషయం తెలుసుకొని అగోరి వద్దకు చేరుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు కారు నుండి బయటకి రావాలి అంటూ సూచనలు చేసినప్పటికీ పట్టిం చుకోక పోవడంతో హైదరాబాద్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. హైదరాబాదు వెళ్లిపోవాలని పోలీసులు కోరడంతో హైదరాబాద్‌వైపు వెళ్లినట్లుగా సమాచారం.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : కలెక్టర్

వినతులు స్వీకరిస్తున్న అధికారులు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా) :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి.ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికుమీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజలు, ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం జిల్లా నలు మూలల నుండి 119 అర్జీలు, ఉద్యోగుల కొరకు నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా 21 అర్జీలు స్వీకరించినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను గడువు దాటకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. గడువు దాటిన 3 అర్జీలు పాఠశాల విద్య,వ్యవసాయ శాఖలో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా, గహ నిర్మాణ సంస్థ పిడిలు శివ ప్రసాద్ యాదవ్, వెంకట్రావు, డీఎస్ఓ పి.పార్వతి, పౌరసరఫరాల సంస్థ డీఎం,డి సజన, డి టి డబ్ల్యూ ఫణి ధూర్జటి, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్, ఉద్యాన అధికారి జ్యోతి, ఏపీఎంఐపి పి.డీ. విజయలక్ష్మి, డిపిఓ అరుణ పాల్గొన్నారు.

# 21న ధర్నాను జయప్రదం చేయాలి

కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :** ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (లిఖాయి) అల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు ఈనెల 21 తేదీన మచిలీపట్నం డివిజనల్ ఆఫీస్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సౌత్ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి పి ఎల్ నరసింహారావు, స్టేట్ ప్రధాన రవికిషోర్ తెలిపారు. జ్యోతిరావు పూలే భవన్‌లో రామమోహనరావు అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పి ఎల్ నరసింహారావు మాట్లాడుతూ దేశం లో 133 డివిజన్స్ లో ఈ ధర్నాలు జరగనున్నాయని తెలిపారు. కార్పొరేషన్, ఐఆర్‌డిఎఐ, కేంద్ర ప్రభుత్వం ఏజెంట్లు యెడల దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. రవికిషోర్ మాట్లాడుతూ ఏజెంట్లు స్పందించి ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి పి శ్రీనివాసరావు, డివిసన్ కార్యదర్శి , కె ఉదయలక్ష్మి,కోశాధికారి నభి బాజి ,బి శంకర్, ఎస్ వి రెడ్డి, గుప్త,మూర్తి,బొంకూరు వెంకటేశ్వరరావు, మురహరి రెడ్డి,గుదేల్లి రాఘవరావు,వెంకట్రావు, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**ప్రజాశక్తి-చల్లపల్లి :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, ఆయాలు, నైట్ వాచ్‌మెన్ లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. మోపిదేవి ,చల్లపల్లి మండలాలకు చెందిన పలువురు పారిశుద్ధ్య కార్మికులు ,ఆయాలు తమ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి సహకరించాలని సోమవారం సురేష్ బాబుని కలిసి కోరారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, వాచ్ మెన్ లు కేవలం నెలకు ఆరువేల రూపాయల జీతంతో రోజంతా స్కూళ్లలో విలువైన సేవలు అందిస్తున్నారని అన్నారు. నెలలు తరబడి జీతాలు అందకపోవటంతో కుటుంబం సభ్యులు ఫస్ట్ లుండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికుల విలువైన సేవలను గుర్తించి ప్రభుత్వం వీళ్ళ వేతనాలు రెట్టింపు చేయాలని అన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ ,సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్లినట్లు, వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించేలా హామీ ఇచ్చినట్లు సురేష్ బాబు తెలిపారు

# ఉంగుటూరు,పెనమలూరు సిపిఎం కమిటీల ఎన్నిక

ఉంగుటూరు మండల నూతన కమిటీ

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీల అమలుకు పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మానికొండ సూర్యావతి శ్రామిక భవనంలో సిపిఎం ఉంగుటూరు మండల 8వ మహాసభ జరిగింది ఈ మహాసభ లో ముఖ్య అతిథిగా హాజరైన నరసింహారావు మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో అదికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. అనంతరం కార్యదర్శి నివేదికపై చర్చించిన ప్రతినిదులు ఏకగ్రీవంగా 12 మందిని నూతన మండల కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులు అజ్మీరా వెంకటేశ్వరరావును కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి రైతు నుండి ప్రభుత్వ మే ధాన్యం కొనుగోలు చేయాలని, మండలంలోని ధ్వంసమైన రహదారులు మరమ్మతులు చేసి ధాన్యం రవాణా కు ఆటంకం లేకుండా చూడాలని, రియాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్ డి ఎస్) ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో అమలు జరపడం ద్వారా విద్యుత్ స్తంభాలు నిర్మించాలని మహాసభ తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా కె రామరాజు,గాలాభ్, గంగా, జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు టివీ లక్ష్మణస్వామి,కళ్ళం వెంకటేశ్వరరావు, గన్నవరం మండల పార్టీ కార్యదర్శి ఎం ఆంజనేయులు మండల కమిటీ సభ్యులు, ప్రతినిదులు హాజరయ్యారు. తొలుత మహాసభ ప్రారంభ సూచకంగా పార్టీ సీనియర్ నాయకుడుభీమిరెడ్డి అంజిరెడ్డి పతాకావిష్కరణ చేశారు.

### పెనమలూరు మండల కార్యదర్శిగా ఎస్‌కె ఖాసీం

**పెనమలూరు :** పెనమలూరు మండలం 6వ .సిపిఎం మహాసభ యలమల కుదురులో ఎస్కే గాలీబి నగర్‌లో సోమవారం జరిగింది. ముందుగా నారీ వెంకట్రావు చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీతారాం ఏచూరి చిత్ర పటానికి కృష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహారావు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వై. నరసింహారావు ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడారు. అనంతరం 11 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. పెనమలూరు మండలం పార్టీ కార్యదర్శిగా ఎస్‌కె ఖాసీంను ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా ఉప్పాడ త్రిమూర్తులు, ఎస్‌కె మస్తాన్వలి, పుసులూరి లక్ష్మీనారాయణ, మాదు నాగేశ్వరరావు, విసం సోమశేఖర్, ఎస్‌కె బాబు, పీత మాధవ, ఎస్‌కె కరీం, పుసులూరి పాత లక్ష్మి. ఎస్‌కె ఒలీమ్మలను ఎన్నుకున్నారు. కష్ణాజిల్లా పార్టీ నాయకులు పంచకర్ల రంగారావు. కె.శివ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో ఎలుకల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## రైతులకు పంటలపై అవగాహన

**ప్రజాశక్తి-ఘంటసాల :** వ్యవసాయ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తాము నేర్చుకున్నది క్షేత్ర స్థాయిలో రైతులతో పంచుకొని వారికి ఉప యుక్తంగా ఉండే విధంగా శిక్షణ ఇస్తున్నారు. మోపిదేవి మండలంలో రావివారిపాలెం, వెంకటాపురం, మోపిదేవి గ్రామాల్లో మూడు బందాలుగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం పర్యవేక్షణలో రైతులకు మెలుకువలు తెలియజేస్తున్నారు సోమవారం ఎలుకలు నివారణకు ఉపయోగించే మందును ప్రజల సమక్షంలో తయారుచేసి పొలం గట్లపై ఉపయోగించుకునే పద్ధతిని తెలియజేశారు. మోపిదేవి లో దివ్యశ్రీ, గీతా, సత్య, శ్రీ మౌనిక, గౌతమి, హర్షిత సభ్యుల బందం మూడు నెలల పాటు రైతులతో మేమేకమై తాము నేర్చుకున్నవి రైతులతో పాలు పంచుకున్నట్లు చెప్పారు. ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం పర్యవేక్షకురాలు డాక్టర్ సుధారాణి శాస్త్రవేత్త నవీన్‌ల పర్యవేక్షణలో ఈ ప్రాంత రైతుల వ్యవసాయ క్షేత్రాల అభివద్ధికి కషి చేస్తున్నట్లు చెప్పారు

## సచివాలయాల్లో పోస్టల్ బ్యాంక్ ఖాతాలు ప్రారంభం

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** బ్యాంకు ఖాతా లేని 18 సంవత్సరాల వయస్సు నిండినవారికి గ్రామసచివాలయాల్లో పోస్టల్ బ్యాంక్ ఖాతా తెరిచేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఉయ్యూరు ఎంపీడీవో జివిస్వి శేషగిరిరావు అన్నారు. గండిగుంట, కలవపాము, కాటూరు గ్రామస చివాల యాల్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాంక్ ఖాతా తెరిచే కార్యక్రమాన్ని సోమవారం పరిశీలిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలేనివారికి ప్రత్యేక క్యాం పు ద్వారా గ్రామ సచివాయాల్లో పోస్టల్బ్యాంకు ఖాతా తెరచేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు డైరెక్ట్ బెన్ఫిట్ ట్రాన్ఫర్ ద్వారా నగదు నేరుగా లబ్దిదారులకు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. మొబైల్ నంబరు, రూ.200 నగదుతో పోస్టల్ ఖాతాతెరవవచ్చని ప్రతి గ్రామ సచివాల యంలో అందుబాటులో ఉంటుందని ఈఅవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఎంపీపీ చీలికల్పన, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, ఏఓ కొలుసు శివశంకర్, గ్రామ కార్యదర్శులు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాశకి-గుడ్లవల్లేరు :** పేదల అభివద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పోల్ రాజ్ కెనాల్ గట్టుపై ఉపాధి హామీ పథకం నిధులు 52.50 లక్షలతో రావి వెంకటేశ్వరావు సీసీ రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, టిడిపి పార్టీ నాయకులు జంగం మోహన్ రావు, చాపరాల బాలాజీ, పళ్లెం నరసింహారావు, పొట్లూరి రవి, పోలమర్తి వెంకటరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో 'మాదక ద్రవ్యాలు-ఆరోగ్యంపై ప్రభా వం' అనే అంశంపై సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కో ఆర్డినేటర్ ఎస్.జాకబ్రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం సలోమి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో శారద కళాశాల విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** నగరంలోని శారద విద్యా సంస్థల విద్యార్థి షేక్ జాస్మిన్ డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్ అకాడమీ నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిందని కళాశాల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మొగల్రాజపురంలో గల కళాశాల కార్యాలయంలో విద్యార్థిని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శారద దేవి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ జాస్మిన్ తమ కళాశాలలో బైపిసి చదువుతుందన్నారు. డ్రీమ్ అకాడమీ రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించిందని అన్నారు. ఇందులో తమ విద్యార్థి ప్రథమ స్థానంలో ఉండటం ఆనందంగా ఉందన్నారు. తమ కళాశాల చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తమ కళాశాల విద్యార్థులు వివిధ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ, క్రీడా పోటీల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల జనరల్ మేనేజర్ జి.వి.రావు జాస్మిన్‌ని అభినందించారు.

## యువ ఉత్సవ్- 2024 పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ ఉత్సవ్ -2024 పోస్టర్‌ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో డిస్ట్రిక్ యూత్ కో-ఆరినేటర్ సుంకర రాము సోమవారం ఎంపి కేశినేని శివనాథ్ కలిశారు. ఎనికేపాడులోని విజయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ వుమెన్ కళాశాలలో ఈ నెల23 వతేదీ జిల్లా స్థాయిలో యువ ఉత్సవ్ -2024 జరగునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ప్రోగ్రామ్ కో-ఆరినేటర్ బి.వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## జిఒ నెం 117ను వెంటనే రద్దు చేయాలి

మాట్లాడుతున్న పి.రమేష్

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** ఉపాధ్యా యులకు ఇబ్బంది కరమైన జిఒ నెం 117 వెంటనే రద్దు చేయాలని రెడ్డిగూడెం యుటిఎఫ్ శాఖ తీర్మానం చేసింది. రెడ్డి గూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం టి.బాలభాస్కరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఎప్పుడూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా కృషి చేస్తుందన్నారు. ఈ నూతన కార్యవర్గం మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పి.రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా బిసిహెచ్.సూర్యనారాయణ వ్యవహరించగా, నూతన కార్య వర్గంను ఎ.వేణుబాబు ప్రతిపాదించగా, ఎ.భిక్షాలు బల పరిచారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి భవాని పాల్గొన్నారు.
**నూతన కార్యవర్గం :** గౌరవ అధ్యక్షురాలు డి.ప్రకాష్, అధ్యక్షులు కట్టా రవిబాబు, ఉపాధ్యక్షులు చిన్నం నాగేశ్వరరావు, సహాధ్య క్షులు డి.విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పి.సుబ్రమణ్యం, కోశాధికారి కె.విజయకుమార్, ఆడిటర్‌గా ఎ.భిక్షాలు, కార్యవర్గ సభ్యులుగా ఎ.వేణుబాబు, పి.శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు, ఎం.చంద్రు, ఎస్‌కె హసీనాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# భక్త కనకదాస కీర్తనలు ప్రజా చైతన్యానికి సూచికలు

### ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధిమీనా

**ప్రజాశక్తి - విజయవాడ:** సమాజంలోని ప్రతిఒక్కరికీ అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో అనుసంధానం చేసి తత్వజ్ఞానాన్ని అందించేందుకు, తన కీర్తనలతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు విశేష కృషి చేసిన కవి, సంగీతకారుడు, స్వరకర్త భక్త కనకదాస జీవితం ఆదర్శప్రాయమని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా అన్నారు. భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కన్నడ కురుబ కుటుంబంలో జన్మించిన కనకదాస విద్య ద్వారా జ్ఞానాన్ని సముపార్జించి సమాజాన్ని అన్ని కోణాల్లో సూక్ష్మ పరిశీలన చేసి, అర్థం చేసుకుని వైవిధ్య రచనలు చేసి సమాజానికి దిశానిర్దేశం చేశారన్నారు. ఆయన అందించిన జ్ఞానాన్ని వారసత్వ సంపదను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా ఇన్‌ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, ఫారెస్ట్ సెటిల్ మెంట్ ఆఫీసర్ జి.ఉమామహేశ్వరరావు, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్ పాల్గొన్నారు.

# సంఘ ప్రతిష్టను కాపాడాలి : ఎంఎల్‌ఎ

చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** మంచి సర్వీస్ అందించి సంఘ ప్రతిష్టను కాపాడాలని నూతన కార్యవర్గానికి జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య సూచించారు. పట్టణంలోని టీచర్స్ కో - ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు ఎం.కృష్ణయ్య అధ్యక్షతన జగ్గయ్యపేట, వత్సవాయి మండల పరిషత్, జిల్లా పరిషత్ స్కూల్స్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు రామ్ రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు. సొసైటీ సంఘ సభ్యులకు లోన్లు మంజూరు చేయు నిమిత్తం కెడిసిసి బ్యాంకు వారిచ్చిన రూ.47 లక్షల చెక్కును జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ తాతయ్య చేతుల మీదుగా పాలకవర్గానికి అందజేశారు. అనంతరం టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ సొసైటీ నుండి లోన్ తీసుకున్న సంఘ సభ్యులు సకాలంలో తమ వాయిదాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నూతనంగా లోన్ కొరకు దరఖాస్తు చేసుకున్న 17 మంది సభ్యులకు లోన్ మంజూరు చేస్తూ చెక్కులు అందించారు. సంఘ సభ్యుల షేర్ క్యాపిటల్ పై 12 శాతం వడ్డీతో సభ్యులకు డివిడెండ్ పంపించారు. ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జగ్గయ్యపేట బాయ్స్ హై స్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గార్లపాటి చంద్రశేఖర్‌ను సత్క రించారు. సొసైటీ సెక్రెటరీ అజ్మీర్ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు సిహెచ్‌ఎస్‌ఎన్.మూర్తి, పాల్గొన్నారు.

# అత్యధిక విద్యుత్ ఉత్పాదన సాధించిన ఎన్‌టిటిపిఎస్

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** డాక్టర్ ఎన్‌టిపిఎస్ చరిత్రలో అత్యధిక విద్యుత్ ఉత్పాదన సాధించిన సందర్భంగా చీఫ్ ఇంజనీర్ (ఒఅండ్‌ఎమ్) నాగరాజును ఎపిఎస్‌ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ బ్రాంచ్ ఘనంగా అభినందించింది. ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీ కెవిఎన్ చక్రపాణి, కోశాధికారి యు.వెంకటరావు, నేతృత్వంలోని కార్యవర్గం, స్థానిక పరిపాలన భవన సమావేశం మందిరంలో అందరి విభాగాధిపతుల సమక్షంలో చీఫ్ ఇంజనీర్ నాగరాజును పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కె ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ -చీఫ్ ఇంజనీర్ (ఒఅండ్‌ఎమ్) టి.నాగరాజు హయాంలో ఇప్పటివరకు ఉన్న అత్యధిక రికార్డ్ 50.02 మిలియన్ యూనిట్ల విద్యుత్పత్తిని గత ఏప్రిల్ మాసంలో సాధించగా, ఇప్పుడు 50.17 మిలియన్ యూనిట్లు సాధించి ఆల్ టైం రికార్డు నెలకొల్పి ఘనతను సాధించారన్నారు. చీఫ్ ఇంజనీర్ నాగరాజు మాట్లాడుతూ ఈ ఘనత సాధించడంలో సంస్థలోని అందరి సమిష్టి కృషి దాగి ఉందన్నారు. కోశాధికారి యు.వెంకట్రావుతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రశాంతి, బాల ప్రసాద్, బాలరాజు, హరి, నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

మాట్లాడుతున్న 108 ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

**ప్రజాశక్తి - నందిగామ :** రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 108 అంబులెన్స్ సర్వీస్ ఉద్యోగులు సమస్యలు 25వ తేదీ లోపు పరిష్కరించకపోతే 26వ తేది నుండి సమ్మె చేపడతామని 108 అంబులెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి యుగంధర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం సిఐటియు నందిగామ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో యుగంధర్, జనరల్ సెక్రెటరీ కూరపాటి రాఘవులు, జిల్లా ట్రెజరర్ నల్లగట్ల సమర్పణ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆముదాల శ్రీనివాసరావు మాట్లాడారు. కొద్ది రోజులుగా యాజమాన్యానికి, అధికారులకు వినతి అందించి శాంతియుతంగా పలు నిరసన కార్యక్రమాలు చేసినా సమస్యలు పరిష్కరించక పోవడం శోచనీయమన్నారు. అధికారులకు, యాజమాన్యంకు సమ్మె నోటీసు అందించి నిరసన తెలిపామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ల వద్ద విధులలో లేని ఉద్యోగులు ఒక రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపడతామని తెలిపారు.

## నిమ్రా ఫార్మసీ కాలేజీలో జాతీయ ఔషధ వారోత్సవాలు ప్రారంభం

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో సోమవారం జాతీయ ఔషధ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 18 నుండి 23 వరకు ఈ వారోత్సవాలు జరగనున్నాయి. అందులో భాగంగా మొదటి రోజు రోగుల భద్రతకు అనుగుణంగా ఔషధాలయ తయారీ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వ్యాఖ్యాతగా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ బి రవిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధాలు తయారు చేసేటప్పుడు రోగుల భద్రత, ఔషధాలు వారికి ఎంతవరకు ప్రయోజనాలు చేకూరుతాయనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వారం రోజులపాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి వారోత్సవాల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జనార్దన్ తెలిపారు. కళాశాల ఫార్మకాలజి విభాగాధిపతి డాక్టర్ ఎం జ్యోతి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

## అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు జండా చెట్టు ఏరియా కాల్వలు మెట్లు రోడ్లు వర్క్స్ ఎస్టిమేట్ రూ.9 లక్షలు విలువ చేసే అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభించారు. స్థానికులు, పెద్దలు జి.నాగరాజు, షేక్ నాగులు, పి.రమణ, లంకే ఏసు. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల పనితీరుపై సదస్సు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** వరల్డ్ సిఒపిడి డే 2024 సందర్భంగా నగరంలోని మెడికల్ అసోసియేషన్ హాల్‌లో సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. 'మీ ఊపిరితిత్తుల పనితీరుని తెలుసుకోండి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రముఖ కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ ఎం.ఎస్.గోపాలకష్ణ మాట్లాడుతూ, సిఓపీడి లాంటి దీర్ఘకాలిక శ్వాసకోశ రోగాన్ని ముందుగానే గుర్తించడం, చికిత్స ఇవ్వడం వల్ల ముందు ముందు మరిన్ని సమస్యలు రాకుండా నివారించొచ్చని అన్నారు. కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ గుత్తా లోకేష్ మాట్లాడుతూ, సిఓపీడిని జాగ్రత్తగా చూసుకోవడానికి బ్రోంకోడైలేటర్ ఇన్హేలర్లు వాడడం ముఖ్యమని అన్నారు. ఎలాంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయనే విషయాలపై అవగాహన పెంచడం అత్యంత ప్రధానమని, తద్వారా పేషెంట్లకు సరైన సమయానికి, సరైన చికిత్స, మద్దతు దొరుకుతాయని పేర్కొన్నారు.

## మలబార్‌లో ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నగరంలో మలబార్ షోరూంలో స్వర్ణకృతి బంగారు ఆభరణాల ప్రదర్శన ప్రారంభించారు. సోమవారం ఎం.జి.రోడ్డులోని మలబార్ షోరూంలో నగర ప్రముఖులు డాక్టర్ రామ్ ప్రియ, వైనవి, సన, సిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపి అహ్మద్ మాట్లాడుతూ మలబార్ సంస్థ ప్రత్యేకంగా కొత్త సేకరణ స్వర్ణాకృతి ఆభరణాలను ప్రారంభించినట్లు తెలిపారు. పండుగలు, శుభ కార్యాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ బంగారు ఆభరణాల్లో కొత్తదనం కోరుకుంటున్నారని అన్నారు. వారికోసం ప్రత్యేక ఆభరణాల కలెక్షన్ అందిస్తున్నామని అన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.